# దెయ్యాలు

మిట్ట మధ్యాహ్నం...
ఎండ విపరీతంగా వుంది...
తూరుపు వడగాలి
వేడిగా వాడిగా
పరుగు లిడుతోంది.
ఎంకటేసు సుంకరోళ్ళ
బావికాడ గరుగు
చేనులో రాళ్ళు, రప్పలు ఏరి
ఓ మూల గుట్టగా పోస్తున్నాడు. పొలాన్ని చదును చేస్తున్నాడు.

ఎండకు ఎండుతున్నాడు.
చెమటలో తడుస్తున్నాడు.
అప్పుడప్పుడు తలెత్తి తన
దృష్టి వూరి ముందర బావివైపు నిలుపుతున్నాడు.

కడుపులో ఆకలి
ప్రేవుల కదలిక.

నాగులు సద్ది తీసుకుని యింకా రాలేదు...
ఈ పాటికి రావాల్సిందే! ఎందుకింత ఆలస్యమయిందో? పొలంలో ఈ కొరవ పూర్తి చేస్తే యివ్వాల్టికి పని పూర్తయినట్లే...!

మామిడి టెంకను తన్నుకుంటూ చేతిలో సద్దిమూటను పట్టుకుని ఆడుతూ పాడుతూ వస్తున్నాడు రావుడు. ఎంకటేసు ముద్దుల కొడుకు. బావిగట్టున వేప చెట్టు... చెట్టు నీడలో కూచున్నాడు ఎంకటేసు, రావుడు తెస్తున్న సద్దికోసం.


"ఏరేయ్! అమ్మ రాలేదేమిట్రా! ఇంత ఆలస్యమయిందే!"

"లేదయ్యా! అమ్మ రాలేదు. నాతోనే సద్ది పంపింది" అంటూ మూటను అందించి రావుడు నేరేడు చెట్టు వైపు పరుగు లెట్టాడు. వాడి పరుగును చూసి నవ్వుకున్నాడు ఎంకటేసు. చెంబులో నుంచి నీళ్ళు చేతుల్లోకి పోసుకుని సద్ది మూటను తడిపి మూటను విప్పాడు. జొన్నన్నం. పింత సిగురు పప్పు. నంజుడుకు మాగాయ ముక్క. ముక్కను నాలికమీద వేసుకుని 'తప్పు'మన్నాడు. జొన్నన్నంలోనికి పప్పు



ఆయేషా

## కథల పోటీలో మూడవ బహుమతి పొందిన కథ



కలిపి రెండు ముద్దలు మింగాడు.

రావుడు రాలిన వేరేడు పళ్ళు ఏరుకున్నాడు. చాలందే! రాయి తీసుకుని కొమ్మల్లోనికి విసిరాడు. జరజరమని ఆకులు రాలాయి గాని పళ్ళు రాలలేదు. ఇంకో రాయి.. మరో రాయి. ఒక్క పండన్నా రాలందే! రావుడు చెట్టు ఎగబాకాడు. తొడలు గీరుకుపోతున్నా, కాళ్ళు పట్టు తప్పుతున్నా కొమ్మల్లోనికి చేరుకున్నాడు. కొమ్మ చివర్న నిగనిగలాడే నల్లటి వేరేడు పళ్ళ గుత్తి రావుడు అందుకోబోయాడు. అందలేదు. ఈసారి మరింత ముందుకు వాలాడు. పళ్లగుత్తిని అందుకున్నాడు. కాళ్ళు పట్టు తప్పాయి. ఒక్కసారిగా 'అమ్మా' అంటూ కొమ్మల్లో నుంచి జారి ధబ్బున కిందకు పడిపోయాడు.

"ఏమయిందిరా రావుడూ!" అంటూ మింగుతున్న ముద్దను విసిరి కొట్టి వేరేడు చెట్టు క్రిందకు పరుగులు తీశారు ఎంకటేసు.. రావుడు నేలమీద స్పృహ తప్పి పడి వున్నాడు. వాడి కడుపులో నుంచి ఎండిన కర్ర దూరి వీపులో వెన్నుపూసకు ప్రక్కగా బయటకు వచ్చి వుంది. రక్తం వరదలై పారుతోంది. కాని కుడి చేతిలో వేరేడు పళ్ళగుత్తి. రావుడి పరిస్థితి చూస్తూనే ఎంకటేసు భయపడి పోయాడు. రావుణ్ణి చేతుల్లోకి తీసుకుని వూళ్ళోకి పరుగులు తీశాడు.

చలమయ్య పంతులు ఆ వూళ్ళో వైద్యం చేస్తాడు. రావుణ్ణి చూశాడు పంతులు. రావుడి కడుపులో దిగబడ్డ కర్రను చూస్తూనే పంతులుగారికి నోటి మాట రాలేదు. నాడి చూశాడు. ఇంత సేపు వీడు బతికి వుండటమే ఆశ్చర్యంగా వుంది. తన వైద్యం పనికి రాదనుకున్నాడు పంతులు. పట్నం తీసుకెళ్ళటం మంచిదని వెంటనే తీసుకెళ్ళకపోతే రావుడు బ్రతకడని రూఢిగా చెప్పాడు. ఎంకటేసుకు కాళ్ళు చేతులు ఆడటం లేదు. పట్నానికి రావుణ్ణి తీసుకెళ్ళి వైద్యం చేయించాలంటే తనకు సాధ్యపడేనా? ఎంత డబ్బు కావాలో! ఏమో?? తన పేదరికానికి అశనిపాతం. ఇలాంటి సంఘటన కాని తప్పదు ఒక్కగానొక్క కొడుకు ముద్దుల గారాల పట్టి కాని పేదవాని కొడుకుగా వాడు పుట్టడమే వాడు చేసుకున్న పాపం. మథన పడిపోసాగాడు ఎంకటేసు. నాగులు కొడుకు మీద వాలి గట్టిగా రోదిస్తోంది. ఎంకటేసులో ఎలాంటి కదలిక లేదు. మస్తిష్కంలో ఎన్నో ఆలోచనలు పట్నం కెళ్ళాలంటే డబ్బు కావాలి. వెంటనే ఎవరిస్తారు? పంతుల్ని అడిగాడు. ఎంకటేసు..

"ఏదో పరక అయ్యేంటే నేనే యిచ్చివాణ్ణిరా ఎంకటేసూ! పట్నం కెళ్ళాలంటే మాటలా! చాలా డబ్బు కావాల్రా! మరెలా చేద్దాం.."

అంటూ పంతులు ఎంతో అనునయంగా మాట్లాడాడు. అప్పటికే ఆలస్యమవుతోంది. రావుడిలో ఎలాంటి చలనం లేదు. కంగారు పడు తున్నారు అందరూను. నాగుల్ని అడిగి దుద్దులు తీసు కున్నాడు ఎంకటేసు. పంతులు చేతుల్లో పెట్టారు. ఒక వంద రూపాయలు తీసి ఎంకటేసు జేబులో పెట్టాడు పంతులు. బేర సారాలకు సమయం లేదు. పంతులు వంద రూపాయ లిచ్చిందే ఎంతో గొప్ప..

సవారీ బండి బయల్దేరింది.

రావుడి దగ్గర నాగులు కూచుంది.

బండి వెంట ఎంకటేసు..

ఊరి ముందర గొడ్డెమ్మ గుడి ఆ వూళ్ళోకి వచ్చే వాళ్ళు, వూరి నుండి వెళ్ళే వాళ్ళు ఏ పని మీద వెళ్ళినా ముందు గొడ్డెమ్మ దేవత ముందు ఆగి దండాలు పెట్టు కోవటం ఏవైనా ఆపదలు గడిచినా? కోరికలు తీరినా, దేవతకు వెండి కన్నులు చేయిస్తామని మ్రొక్కు కోవటం ఆనవాయితి ఆ వూరి ప్రజల్లో. గొడ్డెమ్మ దేవత ఆ వూరి గ్రామ దేవత. మొక్కుల యిలవేలుపు.

గుడిముందు బండి ఆగింది.

ఎంకటేసు, నాగులు గొడ్డెమ్మ ముందు సాగిలపడి దండా లెట్టుకున్నారు. రావుడు ఈ ప్రాణ గండం నుంచి బయట పడితే, దేవతకు రెండు జతలు వెండి కన్నులు, ఆకుపూజ చేయిస్తానని 'మొక్కు'కున్నారు దంపతు లిద్దరూను.

దేవతకు మరోసారి దండం పెట్టుకుని, వెనుక్కు తిరుగు తూంటే..! అప్పుడు ప్రత్యక్ష మయ్యాడు దేవుడు.

"ఒరే పిచ్చి నాకొడుకు ల్లారా! రాయిని మొక్కితే మీ గోసిలో రాయేరా! నన్ను మొక్కండిరా! మీ కోరికల్ని నేను తీరుస్తారా! నేను దేవుణ్ణిరా! దేవుణ్ణి!! నన్ను మొక్కండ్రా ఎర్రి నాయళ్ళారా!" అంటూ అరవై ఏళ్ళ ముదుసలి గొడ్డెమ్మ గుడి కుడి వైపునుంచి పరుగు లాంటి నడకతో వచ్చి ఎంకటేసు ముందు నిలిచాడు. ఇంతలో నాగులు దేవత ముందున్న కుంకుమ తీసింది.

"పిచ్చితల్లి, కుంకుమలో ఏముంది? నేనిస్తాబూడిద తీసుకో తల్లీ!"

ఎంకటేసు నాగులు మౌనంగా బండి దగ్గరకు చేరారు. రావుడి నుదుటున దేవత రాల్చిన కుంకుమను బొట్టుగా పెట్టింది నాగులు. బండి బయల్దేరింది. వాళ్ళను చూసి నవ్వుతున్నాడు అతడు... దేవుడు. దేవుడు ఎక్కడి వాడో తెలియదు. అకస్మాత్తుగా కొన్ని ఏళ్ళ క్రితం గొడెమ్మ గుడిలో ప్రత్యక్ష మయ్యాడు. గుళ్ళోనే వుంటాడు. తిండి తిప్పలు పట్టించు కోడు. చిరుగుల దుప్పటి ఒక్కటే అతడి ఆచ్ఛాదనం. పేరు తెలియక పోయినా ఆవూరి ప్రజలు మాత్రం అతడిని ఓ పిచ్చి వాడిలాగా జమకట్టి 'దేవుడు' అని నామకరణం చేసేశారు.

బండి పట్నం చేరుకుంది.

ఆ పట్నంలో ప్రభుత్వపు ఆసుపత్రి వుంది. డాక్టర్‌బాబు రావుడిని చూసి మరింత ఆశ్చర్యపోయాడు. కడుపులో నుంచి దూరిన కర్ర రావుడి ప్రాణాలు యింకా తీయలేదంటే? మెడికల్ హిస్టరీ లోనే యిదో వింతైన కేసు. జనరల్ వార్డులో రావుణ్ణి చేర్చారు. ఏవో ఇంజక్షన్లు యిచ్చారు. మత్తుమందుతో జోగుతున్నాడు రావుడు.

"చూడయ్యా ఎంకటేసు! మీవాడికి



## చెంప పెట్టు

"డాక్టర్ పరీక్షించి నా వంట్లో జబ్బేమీ లేదన్నాడు" చెప్పింది భార్య.

"నీ మనసులో పిశాచం గురించేం చెప్పలేదా?" ఎత్తిపొడుపుగా అన్నాడు భర్త.

"ఛా. మీ గురించి ఒక్క ముక్కయినా చెప్పందేనా?!" చెంపపెట్టులా జవాబిచ్చింది.

—శ్రీమూర్తి
(రాజమండ్రి)




## చూపులు కలసిన శుభవేళ నిర్మాణం పూర్తి

'ముద్దమందారం' చిత్రంతో రచయిత జంధ్యాలను దర్శకుడిగా పరిచయం చేసిన నిర్మాత కోనేరు రవీంద్రనాథ్ సారథ్యంలో సంతోష్ ఫిలింస్ పతాకంపై కోనేరు రాధాకుమారి నిర్మిస్తున్న హాస్యరస చిత్రం 'చూపులు కలసిన శుభవేళ' నిర్మాణం పూర్తయింది.

జూన్ 2న హైదరాబాద్‌లో ప్రారంభమయిన ఈ చిత్రం జూలై 5 వరకు జరిగిన ఒకే షెడ్యూల్‌తో

## జలుబు





## ఓటమి

"మీ ఆవిడకూ నీకూ ఏదో గొడవైందన్నావ్? ఏమైంది?"

"ఏదో అయిందిలే. తప్పొప్పేసుకుని లెంపలు వేసేసుకుందిలే. విజయం మనదే" కాలరెగరేసుకుంటూ చెప్పాడు.

"ఏంటా విజయం?"

"మీలాంటి వాడితో కాపురం చేయడం నాదే బుద్ధి తక్కువ అంది"

—కె.వి. మధుసూదనరావు
(కాకినాడ)

అర్జంటుగా ఆపరేషన్ చేయాలి. కనీసం ఐదొందలవుతాయి. రేపటి కల్లా తీసుకురా! ఆపరేషన్ చేయకపోతే మీ అబ్బాయి బ్రతకడు. ఇక నీయిష్టం." ఇది డాక్టర్‌బాబుగారి ఉవాచ. చేతిలో డబ్బు లేందే ఏ పని జరగడంలేదు. వచ్చిన గంటలోనే వార్డ్‌బాయిస్ తదితర పరాన్న జీవులు, ఎంకటేసు దగ్గరున్న వంద రూపాయల్ని లాగేసారు ఏదో మిష మీద. చేతిలో కానీ లేదు అయినా రేపటికల్లా ఐదొందల్ని సంపాదించాలి రావుడి ప్రాణం నిలబడాలంటే! అంత డబ్బు ఇవ్వు కోలేనని డాక్టర్ గార్ని ప్రాధేయ పడినా లాభం లేకపోయింది.

డబ్బుముందు ఆపరేషన్ తర్వాత అని ఖచ్చితంగా చెప్పేశాడు డాక్టర్.

ఎక్కణ్ణుంచి తేవాలి ఐదొందలు?

తన కెవరిస్తారు? ఏం చూసి యిస్తారు..??

ఎలాగైనా వూరికెళ్ళి ప్రయత్నించాలి. రేపటికల్లా డబ్బు సంపాదించాలి?

"నాగులూ! రావుడికి బాగానే వుందట.. కర్ర కడుపు లోనుంచి తీయాలంటే చిన్న ఆపరేషన్ జరగాలట. మనం తెచ్చిన డబ్బు అయిపోయింది. ఓసారి వూరికెళ్ళి డబ్బు పర్దుకుని రాత్రి కంతా వచ్చేస్తాను. కంగారుపడకు" అంటూ ఎంకటేసు, నాగులికి చెప్పి వూరికి బయల్దేరాడు. డబ్బు ఎంతకావాలో మాత్రం చెప్పలేక పోయాడు. ఎంకటేసు తనపల్లె మొగదల చేరుకున్నాడు. గొడ్డెమ్మ దేవత ముందు నిలబడి దండం పెట్టుకున్నాడు. తల్లీ! నేను డబ్బు కోసం వచ్చాను నా కొడుకు ప్రాణాల్ని రక్షించు తల్లీ" అంటూ మనసులోనే దేవతను ప్రార్థిస్తూ సాగిలబడి మొక్కాడు ఎంకటేసు.

"ఒరేయ్ పిచ్చి నాకొడకా! రాయిని మొక్కితే గోపిలో రాయేరా! నన్ను మొక్కరా! నీకోరిక తీరుస్తా పిచ్చి నాయాలా!" అంటూ దేవుడు మళ్ళీ ప్రత్యక్షమయ్యాడు.

ఎంకటేసులో దేవుడిపై కోపం విసుగు కల్గింది. అయినా తమాయించుకున్నాడు. దేవుడు పిచ్చివాడు. పిచ్చివాడు తన కోరికల్ని తీర్చేనా! కష్టాల్ని ఆర్చేనా!

ఎంకటేసు వూళ్ళోకి చేరుకున్నాడు. దారిలో కనపడ్డవాళ్ళంతా రావుడి ఆరోగ్యం గురించి ప్రశ్నిస్తూనే వున్నారు.

పంతులుగారిని కల్సాడు. ఆపరేషన్ గురించి, దానిక్కావాల్సిన ఐదొందల డబ్బు గురించి వివరించాడు. తన బిడ్డ ప్రాణాల్ని నిలబెట్టమని ప్రార్థించాడు.

పంతులు శాంతంగా విన్నాడు ఎంకటేసు చెప్పిందంతా.. ఉన్న డబ్బుతో ఎరువులు కొనేశానని, ఒక్కపైసా కూడా లేదని పెదవి విరిచాడు పంతులు. ఎంకటేసుకు డబ్బులు ఈయాలంటే ఇచ్చే స్తోమత వుంది పంతులుకు. ఎంకటేసునుంచి డబ్బులు తిరిగి వచ్చే ప్రసక్తేలేదని, పోనీ డబ్బు వసూలు చేసుకొనేందుకు ఏలాంటి స్థిరాస్థిలేదని, పంతులు భావించి, తన కున్న మొండిచేయి చూపించాడు.

ఇక ఆవూళ్ళో డబ్బున్న మిగతా యిద్దరూ నాయుడు రాఘవయ్యగార్లు. ఎంకటేసు వాళ్ళిద్దర్నీ కల్సాడు. డబ్బుసాయం చేయమని ప్రాధేయపడ్డాడు. వాళ్ళిద్దరూ మాటల్లో జారి చూపారేకాని చేతల్లో మాత్రం శూన్యం.

ఎంకటేసు హతాశుడయ్యాడు. ఇక వూళ్ళో సాయం చేసే నాదుడెవ్వడూ లేడు. ఆపరేషన్‌కు ఆలస్యమయితే రావుడు బతకడం కష్టం అని డాక్టర్ బాబు చెప్పాడు. రావుడికేమైనా అయితే తను భరించగలడా! ఎలా ఎలా! డబ్బు ఎవరిస్తారు? అంటూ మూగగా బాధపడి పోతున్నాడు ఎంకటేసు.. నిర్లిప్తత నిరాశల మధ్య కొట్టుకులాడుతున్నాడు.

దొడ్లో వున్నది ఒకే ఒక పాడి ఆవు, కర్రిఆవు. దాంతోబాటు దూడాను.. ఎవరికైనా అమ్మితే! ఎంతొస్తుందో?

దూడంటే రావుడికి ఎంతో ప్రేమ. దానితోనే వాడి ఆటలు పాటలూను..

నాయుడు గారిని బ్రతిమలాడితే కర్రావును, దూడను తన గాటన కట్టేసుకుని నూట ఏభైరూపాయలిచ్చాడు.

ఉన్న వాడెప్పుడూ లేనివాడిని అణగద్రొక్కుతూనే వుంటాడు. అవకాశాన్ని స్వార్థానికి వుపయోగించుకుంటాడు. బడుగు బతుకులు మొదట ఈ స్వార్థపరులకే బలిపీఠాలు.

ఆ నూటఏభై రూపాయలు తప్ప యింకేం సాధించలేకపోయాడు ఆవూళ్ళో ఎంకటేసు. పట్నం కెళ్ళి డాక్టర్ని బ్రతిమలాడాలి తన కొడుకును రక్షించమని. కాళ్ళుపట్టుకొని ఓ వారం రోజుల్లో మిగతా డబ్బు ఇస్తానని ప్రార్థించాలి. అని ఎంకటేసు అనుకుంటూంటే ఒక్కసారిగా మెరుపు మెరిసింది. నాగులు మెడలో తాళిబొట్టుందాలి. అది అమ్మితే! అంత విషాదకరమైన పరిస్థితిలోను ఎంకటేసు నవ్వుకున్నాడు పిచ్చివాడిలా! అవెప్పుడో కరువుకు బలి అయ్యాయని! ఇకమిగిలిందేమిటి? ఆడుతూ పాడుతూ తమకళ్ళముందు అల్లారు ముద్దుగా పెరుగుతున్న రావుడు తన పేదరకానికి లొంగి తన అసమర్థతకు పట్టం కట్టి అంద రానంత దూరానికి వెళ్ళిపోతున్నాడు. ఈ వూహే భరించలేకపోతున్నాడు ఎంకటేసు. పట్నానికి తిరుగు ప్రయాణం కట్టాడు. అప్పుడు రాత్రి తొమ్మిది. ఊరంతా ప్రశాంతంగా వుంది.

ఊరి ముందర గొడ్డెమ్మ దేవత.

"తల్లీ! నా కొడుకు ప్రాణాల్ని రక్షించు. నా పేదరికంవల్ల కన్న కొడుకును కాపాడుకోలేని దౌర్భాగ్యుణ్ణి. ఎంత ప్రయత్నించినా ఒక్కపైసా కూడ సంపాదించుకోలేకపోయాను. తల్లిలాంటి ఆవునుకూడా అమ్మాను. కాని పూర్తిగా డబ్బు పొందలేకపోయాను. నా కొడుకును నాకు దక్కనీయండి తల్లీ!" అంటూ భోరున విలపిస్తూ సాగిలపడిపోయాడు ఎంకటేసు గొడ్డెమ్మ దేవత ముందు. గొడ్డెమ్మ దేవతలో ఏం చలనం వుంటుంది. ఒట్టిరాయిగాని..! అయినా అదో మూఢ విశ్వాసం అచంచలమైన భక్తి భావం.

ఒరేయ్! పిచ్చి నాకొడుకా! రాయికి మొక్కితే గోపిలో రాయేరా! నన్ను మొక్కరా! నీవు కోరింది యిస్తా.." అంటూ దేవుడు ప్రత్యక్షమయ్యాడు. జుట్టు విరబోసుకున్న నట


పూర్తయింది. అహ నా పెళ్ళంట, వివాహ భోజనంబు చిత్రాల కోవలోనే రూపొందుతున్న ఈ విభిన్న కథా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నదనడంలో సందేహం లేదు.

మోహన్, నరేష్, అశ్విని, సుధ, సుత్తి జంట వీరభద్రరావు, వేలు, నూతన్‌ప్రసాద్, కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం, విద్యాసాగర్, శ్రీ లక్ష్మి, రాధాకుమారి, లక్ష్మీప్రియ, రత్నాసాగర్ తదితరులు ముఖ్య పాత్రధారలు.

సెప్టెంబర్ నెలలో విడుదల కానున్న ఈ చిత్రానికి ఆదివిష్ణు, సి.నారాయణరెడ్డి, మల్లెమాల, జొన్నవిత్తుల, ముళ్ళపూడి శాస్త్రి రాజన్ నాగేంద్ర, దివాకర్, గౌతంరాజ్, యు.వి.పాణి ముఖ్య సాంకేతిక నిపుణులు. సమర్పణ ఎం.ఎస్.రెడ్డి, నిర్మాత: కోనేరు రాధాకుమారి, నిర్మాణ సారధ్యం: కోనేరు రవీంద్రనాథ్, రచన, దర్శకత్వం: జంధ్యాల.

### పతి సేవ

మల్లిక్






**AFFILIATE**
**YOUR**
**KARATE DOJO**
WITH
OKINAWA MARTIAL ARTS ACADEMY

ప్రపంచ కరాటే అసోసియేషన్‌కి ప్రాతినిధ్యం వహించు ఏకైక సంస్థ అయిన ఒకినావా మార్షల్ ఆర్ట్స్ ఎకాడమీకి మీ యొక్క కరాటే సంస్థలను అనుభందంగావించండి.

మీరే కనుక ఒక కరాటే ఇన్‌స్ట్రక్టర్ అయివుండి ఏస్టయిల్ లోనైనా, ఏదైనా బెల్టు కలిగి ఉన్నట్లయితే గ్రాండ్ మాస్టర్ శ్రీ శ్రీనివాసన్ గారి ఆధ్వర్యంలో వివిధ బ్లాక్ బెల్టు డిగ్రీ పరీక్షల కొఱకు ప్రత్యేక శిక్షణ పొందవచ్చు.

వివరాలకు వ్రాయండి:

**OKINAWA MARTIAL ARTS ACADEMY**
YWCA Marredpally Rd. Secunderabad-500 026







వ్యక్తంలా.. దేవుడిని చూస్తూనే కోపంతో వూగిపోయాడు ఎంకటేసు. ఈ పిచ్చివాడు తనను ఆదుకుంటాడా? దేవతే ఆదుకోనిది ఈ పిచ్చోడు తనకు సాయపడుతాడా? దేవతను ఎగతాళిచేస్తున్నాడు త్రాస్టుడు.

"రేయ్! పిచ్చోడా!! ఇంకోసారి గొడ్డెమ్మను అవమానపర్చావో నిన్ను చంపేస్తా! నీవు నాకోరికల్ని తీర్చడమేమిట్రా పిచ్చినాకొడకా! నన్ను మొక్కితే కోరికల్ని తీరుస్తానని అంటూంటావే! పోనీ నాకోరిక తీర్చరా! నాకు డబ్బు కావాల్రా! ఆ డబ్బుతో నా కొడుకు ప్రాణాల్ని కాపాడుకోవాల్రా! మరి డబ్బు ఇయరా ముసలి నాకొడుకా! ఈ డబ్బు.." అంటూ ఎంకటేసు ఆవేశంతో దేవుణ్ణి గట్టిగా పట్టుకున్నాడు.

దేవుడునవ్వాడు. మరీ పిచ్చిగా..!

ఒక్కసారిగా ఎంకటేసును విదిలించాడు. గుళ్ళో కెళ్ళాడు. ఓమూట తెచ్చి, వెంకటేసు చేతుల్లోపెట్టి ప్రేమగా వీపు మీద నిమిరాడు. ఎంకటేసు మూట విప్పాడు ఎంతో డబ్బు నోట్లు నాణాలు. దేవుడి కాళ్ళమీద పడిపోయారు ఎంకటేసు.

* * *

ఆ రెండు రోజున 'ఆపరేషనర్' అయిపోయింది. రావుడు బతికి బయటపడ్డాడు. వారం గడిచింది. సవారీ బండి పట్నం నుండి పల్లెకు బయల్దేరింది. ఊరు ముందర గొడ్డెమ్మగుడి.

బండిలో నుంచి నాగులు రావుడు దిగారు. దేవత ముందు నిలబడి దండాలు పెట్టుకుంటున్నారు. ఎంకటేసు గుడిలోనికి పరుగుతీశాడు. గుడి వెతికాడు. చుట్టు ప్రక్కల వెతికాడు.



## మందు

"నాకు బాగా పిచ్చిగా అరవాలని, ఎగరాలని ఉంది. అందుకు తగ్గ మందేమన్నా వ్రాశారా డాక్టర్?" అడిగాడు రేవంత్ ప్రిస్క్రిప్షన్ చూస్తూ.

"ఆ ఏర్పాట్లు బిల్లులో చేస్తామలే!" నింపాదిగా అన్నాడు డాక్టర్.

—జోకర్ (హైదరాబాద్)

"ఎంట్రా ఎంకటేసూ! ఏదో వెతుకుతున్నావ్?" అంటూ ఎవరో వెనక నుంచి.

"దేవుడు. నాకు దేవుడు కావాలి" అంటూ గట్టిగా అరుస్తూ కలియ తిరుగుతున్నాడు.

"ఇంకేం దేవుడ్రా ఎంకటేసూ. ఓ వారం రోజుల్నుండీ దేవుడు కనిపించడం లేదురా! ఏమయ్యాడో ఏమో ! పాపం.." అంటూ పంతులు, ఎంకటేసును ఆపాడు..

"అంటే దేవుడు లేడా! కాదు కాదు..దేవుడు వున్నాడు. ఎక్కడికీపోలేదు ఇక్కడే ఎక్కడో వుంటాడు. నాదేవుడు నాకు కావాలి.." అంటూ ఎంకటేసు గుడిమెట్లమీదే సొమ్మసిల్లిపోయాడు.

* * *

"రాయిని మొక్కితే గోసిలో రామేరా" అనే దేవుడి మాటలు మాత్రం యిప్పటికీ ఆగుడి దగ్గర మార్మోగుతుంటాయి మరి.. ❀

## బల్బ

